# మీ అడుగుల శబ్దం ప్రతిధ్వనిస్తోంది




వనం నాగయ్య, కెరటం న్యూస్

మీ ఆడుగుల శబ్దం ప్రతిధ్వనిస్తోంది.. ఎక్కడో శీతల గదుల్లో అందమైన జీవితం.. చుట్టూ మందీ మార్బలం.. కనుసైగతో శాసించగల అధికార దర్పం.. ఒక్క కలం పోటుతో ఏదైనా మార్చగల హెూదా.. ఇవన్నీ వదిలి పెట్టి.. మారు మూల పల్లెల్లో కనీసం బాత్ రూంలు కూడా లేని ప్రభుత్వ పాఠశాలల్లోని ఫ్యాన్లుకూడా లేని గతగతి గదుల్లో దోమలతో యుద్ధం చేస్తూ.. ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా.. ఆయన మెదడులో మాత్రం ఏదో సాధించాలన్న తపన.. తను ఈ గడ్డపై పుట్టి నందుకు తన మాతృభూమికి ఏదో సాధించాలన్న దృఢ సంకల్పం ఆయనను ఇంతలా కష్టాలను ఇష్టాలుగా మార్చింది. ఈ భూమిపై పేదరికం శాశ్వతంగా పారదోలాలంటే చదువొక్కటే శరణ్యమని ఆయన నమ్మిన సిద్ధాం ఇంతలా ముందుకెళ్లేలా చేస్తోంది. ఆయన ఆశయం ఎంతగొప్పదంటే అధికారులకు బాస్‌గా ఉండాల్సిన ఆయన పూటగడవని వారిండ్లకు చేర్చుతోంది. తాను నడిచి వచ్చిన నేలపై విద్యా సుమాలు పరిచి కోట్లాది మంది దళిత, గిరిజన, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న మంచి మనసు ఎందరికి సాధ్యమౌతుంది..? ఇలాంటి వారికి తప్ప.. ఒక దీపం లక్ష దీపాలను వెలిగించినట్టుగా.. ఒక కిరణం కోటి వెలుగులుగా, ఒక్క నీటి బిందువు మహా సముద్రంలా మారినట్టుగా ప్రభుత్వ బడుల బాగుకోసం..పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలన్న పవిత్రమైన సంకల్పం కోసం ఆయన వేసిన ఒక అడుగు లక్షలాది మంది తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో ప్రతిధ్వనించాలని కెరటం న్యూస్ మీడియా కోరుకుం టోంది.. తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ పేరుతో యావ త్ తెలంగాణ జిల్లాలను కలు పుతూ ప్రజ లను, ప్రజా సంఘాల నేత లను, మానవ తావా దు లను, న్యాయ వాదు లను, జర్నలిస్టులను ఇలా అనేక మందిని కలు పుతూ యావత్ తెలంగాణ అంతటా సాగుతున్న మీ బస్‌యాత్ర దిగ్విజయం కావాలని కోరుతూ...

ఆకునూరి మురళి(ఐఏఎస్ రిటైర్డ్) గారికి, వారి బృందానికి సెల్యూట్

వనం నాగయ్య,
ఫ్రీలాన్స్ జర్నలిస్టు, కెరటం మీడియా ఎడిటర్
9441877695